www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 24 జనవరి 2023

5

కోనసీమ

పంట నమోదు ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి - ఆలమూరు

పంట నమోదు ప్రక్రియ వేగవంతం కావాలని మండల వ్యవసాయ అధికారిని ఎస్.లక్ష్మి లావణ్య అన్నారు. మండల పరిధిలో జరుగుతున్న పంటల సాగు వివరాల నమోదును సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని మండలంలో 2022-23 రబీ పంట కాలంలో సుమారుగా 9,750 ఎకరాలలో వరి సాగు చేస్తున్నారన్నారు. కాగా దానిలో ఇప్పటివరకు 5,200 ఎకరాలు మాత్రమే పంట నమోదు జరిగిందన్నారు. ఈనెల చివరి తేదీ లోపు మిగిలిన రైతులంతా ఆర్బీకెకు వెళ్లి పంట నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. పంట నమోదు ఇప్పటికే పూర్తి చేసుకున్న రైతులు వేలిముద్రలను ఆర్బికెలో గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకుల ద్వారా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామాల్లో యూరియా తగినంత అందుబాటులో ఉందని ఆమె వివరించారు.

సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట 108 ఉద్యోగుల ధర్నా

సిఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

నిత్యం అనేకమందిని తమ విధుల ద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడుతున్న 108 ఉద్యోగులు ఉద్యోగ భద్రత కోసం పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించామని తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. సిఎం జగన్ 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 108 ఉద్యోగులకు ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించకపోతే తప్పని పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్తున్నాం అని మీకు ముందుగానే తెలుపుతున్నామని ఉద్యోగులు అంటున్నారు. సిఎం గతంలో 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగిగా గుర్తించి ఉద్యోగ భద్రతను ప్రభుత్వ నియామకాల్లో 108 ఉద్యోగులకు వెయిటేజ్ మార్కులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 68 108 వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల్లో జిల్లా వ్యాప్తంగా 326 మంది సిబ్బంది పైలట్లుగాను ఇఎంటిలుగాను విధులు నిర్వర్తిస్తున్నారు. ఇంకా సిబ్బంది కొరత ఉందని 68 వాహనాలకు 14 మంది సిబ్బంది నియమించాలని 5గురు పైలెట్లను 9 మంది ఇఎంటి లను నియమించాలని వారు కోరుతున్నారు. ఒక్కో వాహనంలో ఇద్దరు సిబ్బంది 12 గంటలు, మరో ఇద్దరు సిబ్బంది 12 గంటలు విధులు నిర్వర్తిస్తున్నామని వారు తెలిపారు. 108 వాహనాలకు గత నాలుగు నెలల నుంచి మెడికల్ ఇండెంట్ ఇవ్వక చాలా వాహనాలలో అత్యవసర ఇంజక్షన్లు, సిరంజ్లు, డ్రెస్సింగ్ మెటీరియల్స్, గ్లోవ్స్, మాస్కువంటివి లేని పరిస్థితి ఉంది. వాహనాలు మరమతులకు గురైనా మరమ్మతులు చేయించని పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. గత ఏడాదిలో అక్టోబర్ నెల వేతనం 22.12.22న, గత ఏడాది నవంబర్ నెల వేతనం ఈ ఏడాది 06.01.2023 న చెల్లించారని, డిసెంబర్ నెల వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. గత ఏడాది డిసెంబర్ 14న ప్రభుత్వ అధికారులకు, యాజమాన్యానికి సమ్మెనోటీసు, ప్రభుత్వ అధికారులను, ఎమ్ఎల్ఎలను, ఎంపీలను కలసి మెమొరాండం అందజేశారు. కానీ ఇప్పటివరకు కనీస స్పందన లేదు. ఏ క్షణంలో అయినా తాము విధులకు దూరమవుతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసిన 108 ఉద్యోగులు(ఫైల్ ఫొటో). సేవలు అందిస్తున్న 108 సిబ్బంది

ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు ఇవీ..

అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థవారు వచ్చిన తరువాత వివిధ కారణాలతో విధులు నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగికి కార్మిక చట్టాలను అనుసరించి వేతనాలను జమచేయలని 108 సిబ్బంది కోరుతున్నారు. 108 సర్వీస్‌లో పనిచేస్తున్న ప్రతి ఇఎంపి, పైలట్ లకు నెలకు ప్రతి నెల రూ.30వేలు, రూ.28వేలు చెల్లించాలని ప్రతి సంవత్సరమూ వేతనంపై 20శాతం వేతన పెంపును అమలు చేయలని కోరుతున్నామని అన్నారు. 108 సర్వీస్‌లో 8 గంటల పనివిధానాన్ని అమలుపరచి ఉద్యోగులపై ఉన్న ఒత్తిడిని తగ్గించాలని కోరుతున్నాం. పిఎఫ్, ఇఎస్ఐ నిమిత్తం ఉద్యోగి యాజమాన్యం వాటాలు రెండు కూడా ఉద్యోగి జీతం నుంచే మినహాయిస్తున్నారనీ ఉద్యోగి వాటాను మాత్రమే ఉద్యోగి జీతం నుండి మినహాయించి, యాజమాన్యవాటాను యాజమాన్యం వారే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. చాలా వాహనాలు సరైన కండీషన్లో లేని కారణంగా సమయానికి బాధితులను చేరుకోవడంలో జాప్యం జరుగుతుందన్నారు. వాహనాలు అన్నింటిని సరి అయిన కండీషన్లో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని 108 ఉద్యోగులు కోరుతున్నారు.

అర్జీల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశిత వ్యవధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబులు అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 197 అర్జీలు అర్జదారుల నుంచి స్వీకరించారు. వివిధ సంక్షేమపథకాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన, పేదలందరికీ ఇళ్ళు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సామాజిక భద్రత పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై అర్జీలు అందాయి. కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి నిబంధనలకు లోబడి పరిష్కార మార్గాలు సంతృప్తికరంగా చూపాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. కొత్తపేట మండలం ఆవిడి గ్రామానికి చెందిన బూడిగ నాగభూషణం అనే వికలాంగునికి కలెక్టర్ స్పందనలో అందిన అర్జీపై వెంటనే స్పందించి ట్రై సైకిల్‌ను ఉచితంగా అందించారు ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.జైపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారిని డాక్టర్ పద్మశ్రీ రాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ భరత్ లక్ష్మి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కతక

నిర్ధేశిత గడువు నాటికి హక్కు పత్రాల పంపిణీ

అమలాపురం వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు – భూ రక్ష రీ సర్వే కింద గ్రామాల్లో సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ధేశిత గడువు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రెవెన్యూ సర్వే అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ వివిధ మండలాలకు సంబదించిన తహశీల్దార్‌లతో నిర్వహించి సర్వే ప్రక్రియలోని పురోగతిపై సమీ క్షించారు. ఈనెల 24న భూ సర్వేకి సంబంధించి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో సమావేశం రాజమహేంద్రవరం కేంద్రంగా నిర్వహించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లాల వారీగా సర్వేలో పురోగతిపై క్షుణ్ణంగా సమీక్షించనున్నారని ఆయన తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ జిల్లాలో సర్వే చేపట్టిన అన్ని గ్రామాలలో దశలవారీగా అన్ని ప్రక్రియలు పూర్తిచేసి భూ హక్కు పత్రాలు భూ యజమాని పేరిట పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తి బాబు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు గోపాలకృష్ణ,సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా నియమాలను పాటించాలి

ప్రజాశక్తి-రావులపాలెం

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ పాఠశాల నందు జరిగిన రహదారి భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మారుతున్న రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ఎల్ఇడి. స్క్రీన్ల ద్వారా వివిధ వీడియోలు, ఫొటోల రూపంలో రోడ్డుపై వాహనాన్ని ఎలా నడపాలి ఎలా మలుపులు తిప్పాలి, మలుపులు తిప్పేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన రావులపాలెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను అభినందించారు. రావులపాలెం నుంచి సిద్ధాంతం వరకు గల జాతీయ రహదారిని బ్లాక్ స్పాట్ గా జాతీయ రహదారి భద్రతా సంస్థ వారు ప్రకటించారని, అలాంటి రహదారిపై అందరూ జాగ్రత్తగా వాహనాలు నడపవలసిన అవసరం ఎంతైనా వుందన్నారు. అనంతరం రహదారి భద్రతా వారోత్సవాలలో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతి పాఠశాల నుంచి మొదటి, ద్వితీయ, తతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో స్థానిక జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, వైస్ సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపిపి బొక్కా ప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కర్రి నాగిరెడ్డి, ఎంపిటిసి కోట విజయకుమారి, ఎస్ఐ వెంకటరమణ, జిల్లా రవాణా శాఖా అధికారి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి -మామిడికుదురు

ప్రతిభావంతులైన 6 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు రూ.32,500 ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సంఘ ప్రతినిధులు రిటైర్డ్ హెచ్ఎమ్‌లు మైలవరపు రవీంద్ర నాథ్, యరుబండి లక్ష్మయ్యలు తెలిపారు. మామిడికుదురు హైస్కూల్లో హెచ్ఎమ్ నిరంజని అధ్యక్షతన సోమవారం 2008-2009 పూర్వ విద్యార్థుల సంఘం వార్షికోత్సవం నిర్వహించారు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీతత్వం కలిగించేందుకు ప్రో త్సాహం అందిసున్నమ్మన్నారు. నాటి గురువులు కడలి గోపాల కృష్ణ, పిల్లి వెంకట స్వామి ల జ్ఞాపకార్థం ప్రతి ఏటా రూ.5వేలు అందచేస్తున్నామన్నారు. కార్యక్రమము లో పూర్వ విద్యార్థులు నీతి పూడి చంద్రరావు, నైయినాల వాసు, కుడిపూడి శ్రీరామ శెట్టి, మొలేటి సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.



ప్రో త్సహాలు అందిసున్న పూర్వ విద్యార్థులు

విజేతలతో గొల్లవిల్లి జెడ్‌పిపాఠశాల హెచ్ఎం రాణి

గణిత పోటీల్లో విజేతలకు బహుమతుల అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గత నెల 22 న గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గణిత ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు సోమవారం హెచ్ఎం ఎల్.రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ, గణిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సోమవారం ఇన్‌చార్జ్ డిఎల్‌పిఒ మల్లికార్జునరావు తదితరులు పరిశీలించారు. ప్రతి ఒక్కరు తమ తమ ఆధార్ కార్డులను నవీకరణ చేసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరాటం ప్రసన్న, కార్యదర్శి స్వాతి, విఆర్ఒ గంధం దొరబాబు, రాజులపూడి మహేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

సిరిపల్లి లో స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంపీ

ప్రజాశక్తి-అయినవిల్లి

సిరిపల్లి, నల్లచెరువు, నెదునూరు, చింతనలంక, వీరవల్లిపాలెం, శానపల్లిలంక, ఎస్.మూలపొలం, కొండుకుదురు గ్రామాల్లో జెడ్‌పిహెచ్ స్కూళ్లలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు సోమవారం జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్స్‌ను ఎంపీ చింతా అనురాధ, అయినవిల్లి జెడ్‌పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనువాసరావు తదితరులతో కలిసి పంపిణీ చేశారు. ఎంఇఒ జెవి.కనకదుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఎమ్‌సి ఛైర్మన్ వేటుకూరి వెంకటరాజు, ఎంపిడిఒ తాడి వెంకట చార్యులు, వివిధ గ్రామాల సర్పంచులు కాశి సత్యనారాయణ, పంబల కుమారి గోపి, కొనే సుబ్బలక్ష్మి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఫలితాలు సాధించాలి

అంబాజీపేట జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లు అన్నారు. పుల్లేటికుర్రులో జెడ్‌పి హైస్కూల్లో వీరు సోమవారం స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. 10 వ తరగతి 112 మంది విద్యార్థులకు ఎంపిపితో కలసి జెడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి స్టడీమెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ ఐ.రత్నంరాజు, ఎంఇఒ క్రిష్టోఫర్ కొర్నిలియస్, వైస్ ఎంపిపి నేతల నాగరాజు, ఎంపిటిసి సభ్యుడు వడలి కష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ వీరా రవి, హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ మర్రి ఏడుకొండలు, హెచ్ఎం ఎ.వర ప్రసాద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

24,25 తేదీల్లో స్టడీమెటీరియల్ పంపిణీ

ఉప్పలగుప్తంటెన్త్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు చేతుల మీదుగా పంపిణీ చేస్తారని ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి సోమవారం తెలిపారు. ఈనెల 24న గొల్లవిల్లి, మునిపల్లి, ఎన్. కొత్తపల్లి, భీమనపల్లి, 25న గోపవరం, చల్లపల్లి, వాసా ల తిప్ప, ఎస్.యానాం ఉన్నత పాఠశా లల్లో స్టడి మెటీరియల్ పంపిణీ చేస్తారని అన్నారు

పుల్లేటికుర్రులో స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

నేతాజీకి ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని జిల్లాలో పాఠశాలలు తదితర చోట్ల సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

మండపేట స్థానిక 15వ వార్డులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు బల్లా నాగు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వార్డు కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాసులు సుభాష్ చంద్రబోస్, మహాత్మ గాంధీ,స్వామి వివేకానంద, మాజీ దివంగత ఆర్మీ జనరల్ బిపిన్ రావత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు దేశ భక్తి గేయలకు నాట్య ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా వద్దులకు చీరలు, పంచెలు,దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మలసాని సీతామహాలక్ష్మి, పిల్లి శ్రీనివాస్, వైసిపి నాయకులు ముక్కా సుబ్రహ్మణ్యం, యూత్ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక సంగమేశ్వర కాలనీలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల్లో 'నేతాజీ' సుభాష్ చంద్రబోస్ జయంతిని పాఠశాల హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. జైహింద్ నినాద సష్టికర్త అయిన సుభాష్ చంద్రబోస్ అని ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విద్యార్థి గుత్తుల జాషువా సుభాష్ చంద్రబోస్ వేషధారణలో అందర్నీ ఆకట్టుకున్నాడు. **కాట్రేనికోన** కాట్రేనికొన మండల పరిధిలోని గెద్దనపల్లి పంచాయతీ శివారు చింతల మెరక ప్రాథమిక పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు భాగిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ దంతలూరి రామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** చెముడులంక నేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 'నేతాజీ' సుభాష్ చంద్రబోస్ జయంతిని కరస్పాండెంట్ యెరుబండి శ్రీనివాసు, ప్రిన్సిపాల్ సునంద, ఇంచార్జ్ పద్మావతిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **రామచంద్రపుర** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ద్రాక్షారామలో నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు గంపల సోమ సుందరం కార్యదర్శి కొసనా మోతిలాల్ ఉప కార్యదర్శి కె సిహెచ్ కామేశ్వరరావు.వై సి పి నాయకులు మాగాపు అమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో చీరలు, దుప్పట్లు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ రాణి

ఎంఎల్ఎ వేగుళ్లకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

ప్రమాదవశాత్తు జారిపడి స్వల్ప గాయమై ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావును నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సోమవారం పరామర్శించారు. శనివారం ఆయన ఇంటి వద్ద మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో ఆయన కుడి కాలుకు గాయమైంది. వైద్యులు ఆయనను ఆరు వారాలు పాటు విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు స్థానిక కపిలేశ్వరపురం రోడ్డులో ఉన్న ఎమ్ఎల్ఎ నివాసానికి వెళ్లి పరామర్శించారు.

బీమా అందజేస్తున్న విలసవిల్లి సర్పంచ్

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

విలసవిల్లిలో సహజ మరణం పొందిన వ్యక్తి కుటుంబానికి సోమవారం సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి వైఎస్ఆర్ బీమా పథకాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన కోలా దుర్గారావు ఇటీవల మృతి చెందాడు. ఆయన భార్య నాగలక్ష్మికి బీమా మొత్తం రూ.లక్ష కాగా తక్షణ సాయంగా రూ.10 వేలు నగదు సర్పంచ్ ఊర్మిళాదేవి ఎంపిడిఒ కెఎస్.గౌరీకుమారిలు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటి అధ్యక్షుడు సలాది సతీష్, కార్యదర్శి దాసరి కృష్ణాజి, వెల్ఫేర్ అసిస్టెంట్ లావణ్య, వాలంటీరు, ఆకుల కనకమహాలక్ష్మి, కోలా ఏసు, నందుల రాంబాబు, కర్రా చిన్న పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

డాక్టర్ సుమలతను అభినందిస్తున్న ఎంపిపి తదితరులు

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

డివిజన్ పరిధిలో ఏడు మండలాలు ఉన్నాయని, రోజు ఒక్కొక్క మండలం చొప్పున సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని కొత్తపేట డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుమలత అన్నారు. ఆమె చొప్పెల్ల పిహెచ్‌సిలో ప్రధాన వైద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె ఇటీవల కొత్తపేట డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఉద్యోగోన్నతి పొందారు. సోమవారం డాక్టర్ సుమలతను చొప్పెల్ల పిహెచ్‌సిలో ఎంపిపి, పిహెచ్‌సి ఛైర్మన్ తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్ తదితరులు అభినందించి సత్కరించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఆమె చేస్తున్న వైద్య సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొత్తపేట వైద్య ఆరోగ్యశాఖ డివిజనల్ అధికారిగా పదోన్నతి లభించడం సంతోషకరమన్నారు. వైద్యాధికారి సుమలత మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రోగులు పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను సోమవారం జిల్లాలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పలు చోట్ల కేక్ కట్‌చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిచారు.

మామిడికుదురు(పి.గన్నవరం) నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం పి. గన్నవరం మండలం నాగుల్లంక వృద్ధాశ్రమంలో వృద్ధులకు జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి గోగి రమేష్ బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు లోకేష్ చేయబోతున్న పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి శ్రేణులు పి. గన్నవరం లక్ష్మీదేవి ఆలయంలో మండల శాఖ అధ్యక్షులు తోలేటి సత్తిబాబు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, యువ గళం పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొండాడ నాగమణి టిడిపి నాయకులు పితాని ఏడుకొండలు, నూకల విశ్వేశ్వరరావు, కముజు దుర్గారావు, చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, గోగి రఘుబాబు, ఏ. ఏడుకొండలు, మల్లాడి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అప్పనపల్లి లో మండల టి. డి. పి. అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యములో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో యు. గంధం శ్రీనివాస్, వి.వెంకట రామయ్య, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** నారా లోకేష్ పుట్టినరోజు వేడులకను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. **మండపేట** నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంఆ స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్ఎల్‌సి వివివి.చౌదరి, నల్లమిల్లి వీరెడ్డి, కుమార్ బాబులు కేకు కట్ చేశారు. ఈ నెల 27న జరగబోవు నారా లోకేష్ పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వాకచర్ల గుప్త, కేశవరం నాయకుల పాల్గొన్నారు. **ముమ్మిడివరం** లోకేష్ పుట్టినరోజు వేడుకల్లో ముమ్మిడివరం నియోజవర్గం టిడిపి కార్యాలయం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాకర్లపూడిరాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నియోజకవర్గం ఇంచార్జ్ దాట్ల బుచ్చిబాబు భారీ కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. **అయినవిల్లి** మండలం ముక్తేశ్వరంలో టిడిపి లీగల్ సెల్ నాయకుడు, న్యాయవాది బడుగు భాస్కర్ జోగేష్ ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కుడుపూడి బుజ్జి, నియోజక వర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు గెల్లా అశోక్, మాజీ పిహెచ్‌సి ఛైర్మన్ గుత్తుల భాస్కరరావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు దంగేటి రమణ తదితరులు పాల్గొన్నారు. అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో అమలాపురం పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు గారి ఆధ్వర్యంలో, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిట్టూరి శ్రీనివాస్, కుడుపూడి బుజ్జి అధ్యక్షతన పూజలు నిర్వహించి, 108 కొబ్బరికాయలు మొక్కు తీర్చారు. తదనంతరం మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి భారీ సంఖ్యలో యువకులు, నాయకులు రక్తదానం చేశారు.

నాగుల్లంలో స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న రమేష్

అవగాహన కల్పిస్తున్న మహిళా పోలీసు

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నంలో సర్పంచ్ గుబ్బల దుర్గ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు మహిళా పోలీస్ ఎమ్.పాతిమున్నీసా భేగం సోమవారం వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. మంచి చెడులు, రోడ్డు భద్రత, సోషల్ మీడియా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పదవతరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కొండాలమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్

ఖోఖో పోటీలకు కిట్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పెద్దాపురం

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు పెద్దాపురం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. కాకినాడ జెఎన్‌టియుకెలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీలో జెఎన్‌టియుకె జట్టు విజయం సాధించింది. ఈ జట్టులో విశేష నైపుణ్యం ప్రదర్శించిన దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వై.సతీష్, బి.రామసురేష్, జె.నితీష్ రాష్ట్రస్థాయి ఖోఖో టీముకు ఎంపికయ్యారు. ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో ఈ ముగ్గురు విద్యార్థులు పాల్గొంటారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులను సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇఒ జెన్నీబాబు, ఎఒ సందీప్, ఇన్‌ఛార్జి పెద్దకాపు, పీడీ స్వామి పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న నాయకులు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రక్షణ కోసం దీక్ష

ప్రజాశక్తి - పెద్దాపురం

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్‌డిఒకార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని సీనియర్ నాయకులు పెదిరెడ్డి సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్.భాస్కరరావు, ఎలిసెట్టి రామదాసు, వి.సత్యనారాయణ, గోకేడ బాబూరావు, అర్జున్ రావు, నూకరాజు, సత్యవరపు సత్తిబాబు, బత్తుల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

19వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు 19వ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్ పలివెల రవి అనంత కుమార్, యండమూరి చంద్రరావు, మిర్యాల కుమార్ పాల్గొన్నారు.

భానుప్రసాద్‌కు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు

ప్రజాశక్తి - ఆలమూరు

పాడి రైతులకు విశేష సేవలందించి, పెనికేరు గ్రామ పశు వైద్యులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి.భాను ప్రసాదరావు నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి పశు వైద్య శాఖ నుంచి ఉత్తమ పశు వైద్యునిగా తనను గుర్తించారన్నారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో భాగంగా నేషనల్ హెల్త్ కేర్ వారి సహకారంతో జాతీయ సమైక్యత (నేషనల్ ఇంటిగ్రిటీ) అవార్డును ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వి.కృష్ణ మోహన్‌రావు, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్లు యు.శ్రీనివాస్ గుప్త తదితరుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నానని అన్నారు. భానుప్రసాదరావును వెటర్నరీ ఎడి ఎల్.అనిత, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు తదితర ప్రముఖులు అభినందించారు.

అవార్డు అందుకుంటున్న భాను ప్రసాదరావు

కార్యక్రమంలో పాల్గొన్న ఆస్ట్రియా బృందం

ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధనపై శిక్షణ

ప్రజాశక్తి- రావులపాలెం

రావులపాలెంలో పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణలో సిబిఆర్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ బి.మహిమా రావు ఆధ్వర్యంలో సోమవారం ఒకటి నుంచి మూడో తరగతి చదువుతూ భాషా లోపం, ప్రత్యేక అవసరాలున్న వారికి బోధన విషయంలో కొత్తపేట మండలం ప్రాథమిక పాఠశాల టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో ఆస్ట్రియా నుంచి వచ్చిన గ్యాహిల్డ్, గ్వాఫ్రైడ్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. పారా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రత్యేక ప్రతిభవంతుల కోఆర్డినేటర్ బి.సుబ్బాయమ్మ మాట్లాడుతూ భాషా లోపంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. కార్యక్రమంలో పారా డైరెక్టర్ అనిల్ కుమార్, ప్రత్యేక ప్రతిభవంతుల కోఆర్డినేటర్ బి.సుబ్బాయమ్మ , పారా సిబ్బంది, కొత్తపేట మండలానికి చెందిన 28 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధవళేశ్వరం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా 'గ్రంధి'

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా గ్రంధి శివరామకృష్ణ ఎన్నికయ్యారు. సోమవారం అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ మూడేళ్లపాటు అధికారంలో ఉంటుంది. అధ్యక్షులుగా గ్రంధి వెంకటరామజగన్నాథం, కార్యదర్శిగా బొడ్డేటి శివరామకృష్ణ(శివాజీ), కోశాధికారిగా మండ నరేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ధవళేశ్వరంలోని ఇండస్ట్రియల్ కాలనీకి చెందిన నక్క నాగరాజు అదృశ్యమయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక వెళ్లిపోతున్నట్లు లెటర్ రాసి కనిపించకుండా వెళ్లిపోయాడని నాగరాజు తండ్రి నక్క పెద్దరాజు తెలిపారు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

'లోకేష్ యాత్ర అంటే వైసిపికి వణుకు'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

లోకేష్ చేపడుతున్న పాదయాత్రతో వైసిపిలో వణుకు పుట్టిస్తోందని టిడిపి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో నవీన్ మాట్లాడారు. గతంలో జగన్, షర్మిల, రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు పాదయాత్ర చేశారని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రతిపక్షానికి విలువ నిస్తూ పరిపాలన చేసారని, కాని వైసిపి ప్రభుత్వం లోకేష్ పాదయాత్రపై అనుమతులు ఇవ్వకుండా కుట్రలు చేస్తుందని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి జిఒ 1ని తీసుకువచ్చి దానిని సాకుగా చూపించి ఇబ్బందులు కలుగు జేయాలనే కుట్ర కుతంత్రాలతో వైసిపి ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకయ్య శ్రీనివాస్ బాబా, జిల్లా ఉపాధ్యక్షుడు పేరాబత్తుల రాజశేఖర్, వాసిరెడ్డి ఏసుదాసు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న ఐద్వా నాయకులు

కుళాయిలు, డ్రెయినేజీల కోసం వినతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని రాపర్తికి వెళ్లే మార్గంలో 30వ వార్డ్, 1వ వార్డులో నివసిస్తున్న కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని, డ్రెయినేజీ నిర్మించాలని ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ అధ్యక్షుడు కె.మణి మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చినట్టు చెప్పారు. పట్టాలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా నివాసం ఉంటున్న కుటుంబాలకు కనీసం తాగు నీటి కుళాయిలు కలెక్షన్లు ఇవ్వలేదన్నారు. వర్షం వస్తే ఇళ్ళ ముందు నీరు నిల్వ లేకుండా డ్రైనేజీలు కూడా నిర్మించలేదన్నారు. ఈ సమస్యలపై పలుమార్లు మున్సిపల్ అధికారులు, కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చినట్టు చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శైల అరుణ్ కుమారి, కెవి.శివ కుమారి, ఎం.సత్యవతి, రాఘవమ్మ, సిపిఎం నాయకులు కోనేటి రాజు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కోటనందూరు

ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని తుని పట్టణ ఎస్ఐ ఎ.సతీష్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా తుని గొల్ల అప్పారావు సెంటర్లో ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాలకు రికార్డులు సరిగా ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడి వికలాంగులుగా మారుతున్నారని, కొంతమంది చని పోతున్నారని. ప్రమాదాల వల్ల కుటుంబాలు విచ్ఛిన్న మవుతున్నాయని డ్రైవర్లకు అవగాహన కల్పించారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

పేరూరులో 'ఫ్యామిలీ ఫిజీషియన్ '

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

పేరూరు సచివాలయం-1 లో సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన సోమవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిసర ప్రాంతముల నుంచి వచ్చిన రోగులకు షుగర్, బిపి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ఎస్ఎస్.సూరపరాజు, డాక్టర్ శాంతిలక్ష్మి, డాక్టర్ ఎస్.అమత, జి.నిహారిక, ఎఎన్ఎం కె.మంగాదేవి, మాజీ ఎంపిటిసి సభ్యుడు దాసరి డేవిడ్, మొటూరి చంద్రమోహన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించనున్న యువగళం పాదయాత్రను విజయవంతంచేయాలని పార్టీ శ్రేణులకు అమలాపురం అసెంబ్లీ టీడీపీ ఇంచార్జ్ అయితా బత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. పట్టణం లోని మెట్ల రమణబాబు స్వగృహం వద్ద సోమవారం యువగళం పాదయాత్ర పై విలేకరులతో ఆనందరావు మాట్లాడారు. రాష్ట్రంలో జరగబోయే యువగళం పాదయాత్ర పై పోలీసులు ఆంక్షలు పెట్టడంపై తీవ్రంగా స్పందించారు. పోలీసులు పాదయాత్ర పై పోలీసులు తగిన భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మెట్ల రమణ బాబు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి ,నల్లా స్వామి, బత్తుల సాయి, దెందుకూరి సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకునికి పరామర్శ

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

మాతవియోగంతో బాధపడుతున్న వానపల్లిపాలెంకు చెందిన వైసిపి నాయకుడు నల్లా నాయుడు, కుటుంబ సభ్యులను జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు సోమవారం పరామర్శించారు. నాయుడు తల్లి మాణిక్యం ఇటీవల మతి చెందారు.మాణిక్యం చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నల్లా నాయుడును పరామర్శించిన వారిలో మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు,వైసిపి నాయకుడు పెయ్యల రమణ తదితరులు ఉన్నారు.

బుర్రకథ ద్వారా పైపులైన్లపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మోదుకూరులో గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో రైతులతో సోమవారం బుర్రకథ నిర్వహించారు. నిర్వాహకులు గొర్రెల రాము, కృష్ణ సోదరులు గేల్ ఏర్పాటు చేసిన సహజవాయువు పైప్‌లైన్లను, వాటి రక్షణకు అమర్చిన వాల్వులు, వివిధ యంత్రాలు, హెచ్చరిక బోర్డులు, చిహ్నాలను సూచించే స్తంభాలు వంటి వాటిని మనమంతా కాపాడుకోవాలన్నారు. ఇందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సామాజిక సేవలు వినోదాత్మకంగా, విజ్ఞానంగా వారు బుర్రకథ ద్వారా తెలిపారు.

ప్రజలతో మాట్లాడుతున్న చంటిబాబు

సమస్యల పరిష్కారానికే గడప గడపకూ..

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు అధికారుల సమక్షంలో తక్షణ పరిష్కారం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెపారు. ప్రజలకు సిఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి కుటుంబ సభ్యునీ అడిగినట్టు చెప్పారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు లేవంటూ ప్రజలు ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చలగల దొరబాబు, కందుల చిట్టిబాబు, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తాళ్లూరి మధు కుమార్ పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులు

లేజర్ రన్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాళ్లరేవు

జాతీయస్థాయి లేజర్ రన్ ఛాంపియన్‌షిప్‌లో జార్జిపేట సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులుఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపల్ మేరీ గ్రేస్ తెలిపారు. మోడరన్ పెంటాథ్లాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల తిరుపతిలో జరిగిన అండర్ 13, అండర్ 15, అండర్ 17 విభాగాల్లో విద్యార్థులు ఈ ప్రతిభ సాధించారన్నారు. అండర్ 17 బాలికల విభాగంలో ఎస్.అలేఖ్య గోల్డ్ మెడల్, పువ్వల శ్రీవల్లి సిల్వర్ మెడల్, అండర్ 13 బాలికల విభాగంలో దున్న దర్శిని గోల్డ్ మెడల్, అండర్ 17 బాలుర విభాగంలో ఎం.సంతోష్ కుమార్ ద్వితీయ స్థానం, అండర్ 15 బాలుర విభాగంలో ఎం.ప్రేమ్ కుమార్ తతీయ స్థానం సాధించినట్టు తెలిపారు.

భూముల రీ సర్వే వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ రెవెన్యూ డివిజన్‌లో భూముల రీ సర్వే వేగవంతం చేయాలని ఆర్‌డిఒ బివి.రమణ ఆదేశించారు. తహశీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేసిభూ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి వరహాలయ్య తహసీల్దార్లు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దారులు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ

పలువురికి జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి-గండేపల్లి

ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సోమవారం పరామర్శించారు. మురారి గ్రామానికి చెందిన చేవా పెద్ద కాపు కుమారుడు సీతారాముడు మరణించడంతో వారి కుటుంబాన్ని, వల్లూరి వీర్రాజు భార్య వెంకటలక్ష్మి ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, మల్లేపల్లిలో తెలగ రెడ్డి సూర్యకాంతం కుటుంబాన్ని, నూకల బంటు కాంతం కుటుంబాన్ని, దిడ్డి నాగేశ్వరరావు కుటుంబాన్ని, మల్లేపల్లిలో భక్తుల గంగారత్నం కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పోతుల మోహన్ రావు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజారావు (రాజు), బొల్లంరెడ్డి రామకష్ణ, కంటిపూడి రామయ్య, గోరిజాల వెంకన్న దొర తదితరులు ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - తాళ్లరేవు

గాడిమొగ పంచాయతీలోని పలు అభివద్ధి పనులకు సర్పంచ్ కామాడి గోవలక్ష్మి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్, యంపిటిసి ఎంపిటిసి వనమాడి వేణి, నాయకులు కామాడి మాతరాజు, వైదాడి నూకరాజు, వార్డు సభ్యులు పినపోతు రాము, నల్లి అనంతలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజెవిరమణ, ఆర్.సాగర్, కరీమ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లపై వినతి

ప్రజాశక్తి-సామర్లకోట

స్థానిక పంచారామ క్షేత్రమైన శ్రీకుమార రామ భీమేశ్వరాలయంలో ఫిబ్రవరి 16 నుంచి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి పంచాయతీలు, సచివాలయ సిబ్బందిని విధిగా హాజరు పరచాలని మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం నాయకులు భీమేశ్వర ఆలయ కార్యనిర్వహణ అధికారి డి.నాగమల్లేశ్వరరావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాల్లో గోదావరి కాలువలో వేలాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉందన్నారు. అయితే కెనాల్ రోడ్డు పరిధిలోని హుస్సేన్ పురం, వేట్లపాలెం, జీమేడపాడు వంటి గ్రామాల నుంచి వ్యర్థ జలాలు, పలు పరిశ్రమలకు చెందిన వ్యర్థజలాలు గోదావరి కాలువలో కలవడంతో ఆ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు.

వోక్స్‌వ్యాగన్ సేల్స్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వోక్స్ వ్యాగన్ సేల్స్, సర్వీస్ టచ్ పాయింట్‌ను రాజమండ్రిలో ప్రారంభించింది. ఎన్‌హెచ్-16 వద్ద ఒఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఈ నూతన 3ఎస్ సదుపాయాన్ని ఫోక్స్‌వేగన్ రాజమండ్రి డీలర్ పార్టనర్ శ్రీపార్థ మోదీ నేతృత్వంలో నిర్వహించనున్నారు. 'వినియోగదారులే ముందు' అనే తమ సిద్ధాంతానికి అనుగుణంగా ఈ నూతన సదుపాయంలో 3ఎస్ (సేల్స్,సర్వీస్,స్పేర్స్) సదు పాయాలు ఉండటంతో పాటుగా సమగ్రమైన, సంపూ ర్ణమైన అనుభవాలను వినియోగ దారులకు అందిస్తుంది. ఈ షోరూమ్‌లో 3 కార్లు డిస్‌ప్లే ఏరియా ఉంటుంది. ఇక్కడ భారతదేశపు అత్యంత సురక్షితమైన ఎస్‌యు విడబ్ల్యూ, టైగున్, వర్టుస్ అంతర్జాతీయంగా అత్యుత్తమ సెల్లర్‌గా నిలిచిన టిగున్‌ను వోక్స్‌వ్యాగన్ ప్రదర్శిస్తుంది. ఈ సదుపాయంలో 4బేసర్వీస్ ఏరియాలు ఉన్నాయి. ఇది నైపుణ్యంతో కూడిన, సుశిక్షితులైన టెక్నీషియన్ల ద్వారా వినియోగదారుల నిర్వహణ అవసరాలను తీర్చడంతో పాటుగా సర్వీస్ అవసరాలు కూడా తీరుస్తుంది.

'రాష్ట్రానికి పట్టిన కర్మ వైసిపి'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఎపికి పట్టిన కర్మ వైసిపి ప్రభుత్వం అని టిడిపి నిడదవోలు మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు విమర్శించారు. సోమవారం వడ్లూరులో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ పుట్టిన రోజును నిర్వహించారు. కేకు కట్ చేసి పంచారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, నాయకులు నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా డ్రెయినేజీ బల్లలు

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో కలువ పువ్వు సెంటర్ జంక్షన్ సమీపంలో ఏడిద వెళ్లే రోడ్డులో రామచంద్రుడు కాలువకు ఆనుకొని ఉన్న డ్రెయినేజీ బల్లలు ఒక వైపు దిగిపోయి ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వీటి వల్ల పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యన్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

దిగిపోయిన డ్రైనేజీ బల్లలు


విగ్రహప్రతిష్టాపనలో పాల్గొన్న పరిమి బాబు

లక్ష్మీ గణపతి ఆలయ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లిలో జెడ్‌పిటిసి సభ్యురాలు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి విగ్రహ పునప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు పాటు ఈ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

మండలం లోని టెన్త్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామ్ గోపాల్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేస్తారని ఎంపిడిఒ కెవి.ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనుపల్లి, ఎ.వేమవరం, వన్నెచింతలపూడి, కామనగరువు, బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల లకు మంగళవారం, బండారులంక, పాలగుమ్మి, ఇందుపల్లి, సాకుర్రు,పేరూరు పాఠశాలలకు బుధవారం స్టడీ మెటీరియల్ అందజేస్తారన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి -రామచంద్రపురం

జిల్లా ప్రజా పరిషత్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించే కమ్యూనిటీ భవనానికి రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ సోమ వారం భూమి పూజ నిర్వహించారు. మండలంలోని హసన్ బాద గ్రామంలో నిర్మించే ఈ భవనం అందరికి ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, పిల్లి సూర్య ప్రకాష్, ఎంపిటిసి సభ్యురాలు దేవీ, పంచాయతీరాజ్ డిఇఇ చింతా భూషణ ప్రసాద్, ఎఇ దాసరి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, జీడిగుంట గ్రామం, డి.నెం. 1-19/ఎ కాపురస్తులు అయినపల్లి సత్యవేణి, భర్త: సత్యనారాయణ అను నాయొక్క పాస్‌పోర్టు నెం. K8901800 ది. 10-10-2022న మా యొక్క జీడిగుంట గ్రామంలో మేము కొత్త ఇల్లు నిర్మించుకొనే క్రమంలో ఇల్లు మారుతుండగా నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

అయినపల్లి సత్యవేణి
భర్త: సత్యనారాయణ, ఫోన్: 7842824377

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 84/2020

Between:
బుగ్గా లక్ష్మి దుర్గ -పిటీషనర్
మరియు
బుగ్గా యేసుబాబు -రెస్పాండెంటు

రెస్పాండెంటు:
బుగ్గా యేసుబాబు, S/o. సుబ్బారావు, హిందూ, పురుషుడు, వయస్సు 28 సం॥లు, తాపీ మేస్త్రి, డో.నెం. 3-10, తెలికచెర్ల గ్రామం, నల్లజర్ల మండలం, తూ॥గో॥జిల్లా (పూర్వం ప॥గో॥జిల్లా)

పై నెంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టు ద్వారా పంపియున్ననూ మీరు తీసుకొనకుండా యుండి యున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ఈ పేపరు ద్వారా నోటీసులు ప్రచురణ వేయించుట జరిగినది. కావున మీరు **ది. 30-1-2023న** శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 ని॥లకు** హాజరయ్యి మీ వాదనను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానం చేయుదురని యిందు మూలముగా తెలియజేయడమైనది.

P.VENUGOPAL CHOWDARY
Advocate, Tadepalligudem
Cell: 9346960767

నేరాలు ఘోరాలు

గోవింద్ మృతదేహం

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

ప్రజాశక్తి -రామచంద్రపురం

మాలపాడు గ్రామానికి చెందిన హోమ్ గార్డు మేడిశెట్టి గోవింద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాయవరంలో పనిచేస్తున్న గోవిందుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కానిస్టేబుల్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న గోవిందు పరీక్ష కోసం అమలాపురం తెల్లవారు జామునే బయలు దేరాడు. 15 నిమిషాలలో గుర్తుతెలియని వాహనం ఢీ కొని మృతి చెందారు. మృతదేహాన్ని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోవిందు మృతి తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రంగనాయకపురంలో విషాద ఛాయలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ శ్రీరంగనాయకపురం గ్రామానికి చెందిన గాదిరాజు భారతి (41) ఆదివారం యానాం ఎదురులంక బాలయోగి వారధి పైనుంచి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటనతో రంగనాయకపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. భారతికి భర్త గాదిరాజు సుబ్రహ్మణ్యం, ఒక కుమార్తె ఉన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P.No. 290/2022

బిట్వీన్:
పెనుమళ్ళ కనకారావు ...పిటీషనరు
మరియు
పెనుమళ్ళ (చుక్క) దేవి ...రెస్పాండెంటు

టు: పెనుమళ్ళ (చుక్క) దేవి, భర్త: పెనుమళ్ళ కనకారావు, డో.నెం. 2-116, రాయుడుపాలెం, రమణయ్యపేట, కాకినాడ.

పై నెంబరు కేసులో పిటీషనరు రెస్పాండెంటు అయిన మీపై వివాహము రద్దు చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు కేసులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.25-01-2023 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు** తెలుపుకొనవలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తుమ్మలపల్లి సత్యనారాయణ
అడ్వకేట్, కాకినాడ.
సెల్: 98480 92931

In The Court Of The Prl. Sr. Civil Judge : Kakinada
E.A.No. 214/2021
in E.P.No. 22/2016
in O.S.No. 82/2008

Between:
Pilli Narasimharao and Others ***...Petitioners/ DHR's***
AND
Koppisetti Tatabbai, S/o. Subbanna, Aged 54 Yrs, Business, 1-14, 1-15, Sarpavaram, Kakinada. ***...Respondent/ JDR***

పై నెంబరు కేసులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక తప్పించుకు తిరుగు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.23-02-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు వాయిదా అయి ఉన్నది.** ఆరోజు మీరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కానిచో Exparte అగుదురు.

(By Order of The Court)
Hering Date : 23-02-2023

A.V.Ch.S.S.MURTHY,
A.SATYAVATHI,
Advocates, Kakinada
Cell: 98483 38335

BEFORE THE HONOURABLE DISTRICT CONSUER REDRESSAL COMMISSION –II, AT: VISAKHAPATNAM
C.C.202/2022

Between:
J. Vishnu Mani Kumar and 2 others (2^{nd} & 3^{rd} complainats are rep, by 1^{st} complainant) ...Complainants
And:
The Jayalakshmi M A M Co-operative Society Limited,
Rep. by its Branch Manager and another. ...Opposite Parties

NOTICE/SUMMONS

To.
Opposite Party No.1:
The Jayalakshmi M A M Co-operative Society Limited, Kakinada
Rep. by its Branch Manager,
Behind Canara Bank,
Backside Street, Yendada,
Visakhapatnam, (A.P)- 530045.
Opposite Party No.2:
The Jayalakshmi MAM Co-operative Society Limited,
Head office Sri Nilayam,
Koppala Nageswara Rao Veedhi,
Back side of IOC Petrol bunk,
Kakinada, Kakinada District

Please take notice that the above case was filed by the complainants against both of you for causing deficiency of service by the opposite parties and the same was stands posted to serve notice to you for your appearance. Both of you, therefore, required to appear either in person or through an Advocate on **03-02-2023 at 10.30 A.M.** before the Hon'ble Commission, failing which both of you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Commission)
J. Vishnu Mani Kumar, (Complainant)
S/o Satyabbulu, D.No.1-1,
Maduturu,Atchutapuram, Anakapalli.
Cell: 7893933348.